విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, డిసెంబర్ 2023

4,930 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్

విశాలాంధ్ర-నెట్‌వర్క్ : జిల్లాలో ఈవిద్యా సంవత్సరం ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని జిల్లాకలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 8వతరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ లాంఛనంగా ప్రారంభించే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా,జిల్లావిద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 18,554 మంది విద్యార్థులు 8వ తరగతి చదువుచున్నారని, మొదటి విడతలో 4,930 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు రూ.17,500కు పైగా విలువ గల ట్యాబ్, రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్ తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. వారితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్‌లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం అతిథులు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఉప విద్యా శాఖాధికారి మహబూబ్‌బేగ్, సమగ్ర శిక్ష కార్యాలయ కో-ఆర్డినేటర్ లలిత, విద్యాశాఖాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల

నంద్యాల : ట్యాబులు అందుకున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్

చాగలమర్రి : ట్యాబ్‌లతో విద్యార్థులు..తల్లిదండ్రులు

ఉయ్యాలవాడ: ట్యాబ్‌లు అందజేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ, అధికారులు

ఆత్మకూరు : విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న ఎమ్మెల్యే

వెలుగోడు: వేల్పనూరులో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు

కొర్రపోలూరు అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతల డిమాండ్

విశాలాంధ్ర - నంద్యాల : గడివేముల మండలం కొర్రపోలూరులో ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వేలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్న రెవెన్యూ అధికారులపై సమగ్ర విచారణ జరిపించి అరులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను సాగు భూములుగా ఇవ్వాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సాముర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ జి.సోమన్న, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, కొర్రపోలూరు గ్రామ రైతు సంఘం నాయకులు ఇబ్రహీం, విజయనాయుడు, చెన్నప్ప,షఫీవుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ కొర్రపోలూరులో ప్రభుత్వ బంజరు భూములను రీ-సర్వే పేరుతో అనేక అక్రమాలు, అవకతకాలు జరుగుతున్నాయని వాటిపై సమగ్ర విచారణ జరిపించి జిల్లా కలెక్టర్ అర్హులైన నిరుపేదలకు సాగు భూములివ్వాలన్నారు. గడివేములలో రెవెన్యూ అధికారులు, స్థానిక జెడ్పిటిసి చంద్రశేఖర్ రెడ్డికి షబ్బీర్ అహ్మద్, సుబ్బారెడ్డి, దివాన్ సాహెబ్‌లు తొత్తులుగా పని చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు బంజరు భూములను తమ బినాములకు ఆన్లైన్ అడంగల్ చేపించి సాగు చేపిస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే కొర్రపోలూరు గ్రామ అధికార పార్టీ నాయకుల అనుచరుల బినామీ పేర్లతో ఉన్న భూములను పరిశీలించి అర్హులైన నిరుపేదలకు సాగు భూములివ్వాలని లేని పక్షంలో సీపీఐ, రైతుసంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పేద ప్రజలకు పంచుతామని వారు హెచ్చరించారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు కరీంభాయ్, కొర్రపోలూరు గ్రామ రైతులు మహబూబ్ బాషా, లక్ష్మయ్య బలరాముడు, మహబూబ్, రమేష్ నాయుడు, రసూలు, నబిసా, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేకు వినతి

రుద్రవరం :ఎమ్మెల్యేకు వినతి అందజేస్తున్న అంగన్వాడీలు

డోన్ : బిక్షాటన చేస్తు నిరసన తెలువుతున్న అంగన్వాడీలు

చాగలమర్రి: ఒంటికాలుపై నిలబడి నిరసనలో అంగన్వాడీలు

ఆత్మకూరు: మానవహారం

కోవెలకుంట్ల : అంగన్వాడీల దీక్షకు మద్దతుగా...

కొలిమిగుండ్ల : ఉరితాళ్ల శరణ్యమంటున్న అంగన్వాడీలు

విశాలాంధ్ర-నెట్‌వర్క్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ఇప్పటికైనా మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని రుద్రవరంలో గురు వారం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డికి, రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు ప్రభాకర్ రెడ్డిలకు వినతిపత్రం అంద జేశారు. జిల్లా వ్యాప్తంగా వారు చేపట్టిన నిరసన సమ్మె పదో రోజుకు చేరుకుంది. మండల కేంద్రానికి ఎమ్మెల్యే రావడంతో విషయం తెలుసుకున్న అంగన్వాడీలు కలిసి తమ న్యాయ పరమైన డిమాండ్లను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని విన్నవించారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీలతో పాటు ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుంది. వారి సమస్యలు పరిష్కరించే వరకు మేము సైతం అండగా నిలుస్తామన్నారు. కొలిమిగుండ్లలో వినూత్న రీతిలో గొంతులకు ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

రైతులకు న్యాయం చేస్తా -ఆర్డీవో

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: నంద్యాల, జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు విస్తీర్ణంలో భూములు, గృహాలు, స్థలాలు కోల్పోయే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేస్తామని నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో అధ్యక్షతన అవార్డు విచారణ రైతులతో చేపట్టారు. 167కె జాతీయ రహదారి విస్తరణలో భాగంగా డివిజన్ పరిధిలో గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల పరిధిలోని 464 ఎకరాలు అవసరం కాగా ఇందులో 2630 మంది భూములు, స్థలాలు, ఇండ్లు, ఆస్తులు కోల్పోతున్నారన్నారు. మండల పరిధిలో బోడెమ్మనూరు, అల్లూరు, మాయలూరు, రూపనగుడి, నర్సిపల్లె, పుచ్చకాయలపల్లె గ్రామాల పరిధిలో 84 ఎకరాలు రహదారి విస్తీర్ణకు అవసరమన్నారు. పై గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ మాకున్న చిన్నపాటి ఆస్తులు, భూములు కోల్పోతున్నాం, మార్కెట్లో ఏ ధర ఉంటే ఆ ధర ప్రకారం నష్టపరిహారం ప్రభుత్వం నుండి ఇప్పించాలని అధికారులను అభ్యర్థించారు. రైతుల ఆస్తుల లావాదేవీలను పరిగణలోనికి తీసుకుని సగటు విలువను లెక్కించి నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందేలా న్యాయం చేస్తామని ఆర్డిఓ భరోసానిచ్చారు. మీ ఆస్తుల విలువకు సంబంధించి డాక్యుమెంట్లను జతపరిచి రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, నేషనల్ అథారిటీ అధికారులు యూసుఫ్ నాయక్, రఫీ, కాశీరాం, శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ తులసి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యం వెల్లివిరిసిన వేళ

విశాలాంధ్ర - నంద్యాల: మత సామరస్యం వెల్లివిసిన వేళ నంద్యాల్లో జమీఅతే ఉలమా ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. జమీఅతే ఉలమా నంద్యాల జిల్లా అధ్యక్షులు మౌలానా ముఫ్తి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వామి భక్తులకు బిక్ష నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొ న్నారు. కార్యక్రమంలో హాఫిజ్ రహమతుల్లా, హాఫిజ్ ఫరీద్, హాఫిజ్ అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ - ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బనగానపల్లె : పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం నందు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యాగంటిపల్లి సచివాలయం పరిధిలోని ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆరోగ్య శ్రీ కార్డ్స్ లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ రూ.5లక్షల నుండి 25 లక్షల వరకు పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, యాగంటి పల్లి బ్రహ్మానంద రెడ్డి , డాక్టర్ శివ శంకరుడు, ఎం పి హెచ్ ఈవో ఎన్. వెంకటేశ్వర్లు, టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, సిహెచ్వోలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయపల్లిలో రాంకో ఆధ్వర్యంలో నిర్వ హించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో డా.రాజశేఖర్ నాయుడు వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులను వైద్య చికిత్సలు అందించి తగిన వైద్య సూచనలు ఇచ్చారు. రాంకో వైస్ ప్రెసిడెంట్ రామరాజు మాట్లాడుతూ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు ఇచ్చే సలహాలు సూచనలను రోగులు పాటించాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 125 మందికి వైద్య చికిత్సలందించిఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో రాంకో సిమెంట్ పరిశ్రమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర - నంద్యాల: ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక సంజీవనగర్ కోదండ రామాలయంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ భగవత్ సేవా సమాజ్ సమితి అధ్యక్షులు సూరయ్య పేర్కొన్నారు. గురువారం కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ఆలయంలో నిర్వహించు స్వామి వారి అభిషేకం కార్యక్రమంలో పాల్గొని తదుపరి ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వైకుంఠ ఏకాదశి ఉత్సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మదుసూధన్ రావ్, కోశాధికారి మాఘం గురు ప్రసాద్, కార్యదర్శులు దేవరశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్ బెర్నాడ్ కు ఘనంగా సిల్వర్ జూబ్లీ



విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: స్థానిక హెూలీ టింటి చర్చ్‌లో విచారణలో విచారణ కర్తగా పనిచేయుచున్న ఫాదర్ బెర్నాడ్ గురుత్వ జీవితానికి సిల్వర్ జూబ్లీ చాలా ఘనంగా నిర్వహించబడింది. ఈనెల 20వ తేదీన పునరుదించబడిన దేవాలయం యొక్క ఆశీర్వాద కూడిక తో పాటు జూబ్లీ పూజ జరిగియున్నది. ఈ యొక్క కార్యక్రమానికి విచారణకు సంబంధించిన గ్రామాల నుంచి సంఘస్తులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గురువులు, అమ్మలు, దేవుని కృతజ్ఞతలు సూక్తులు చెల్లించి వచ్చిన భక్తులు దేవుని దీవెనలు పొందుకునేలాగా ఘనంగా నిర్వహించారు.

చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్ .. బంగారు వెండి నగల స్వాధీనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని దొర్నిపాడు మండలం వెంకటేశ్వర నగరం, గుండుపాపల గ్రామంలోని మారెమ్మ గుడిలో జరిగిన రెండు వేరు వేరు చోరీ కేసుల్లో ముగ్గురు ముద్దాయిలను గురువారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2.30 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయం వద్ద గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ నెల 8వ తేదీన దొర్నిపాడు మండలం వెంకటేశ్వర నగరం గ్రామంలో రాత్రి వరలక్ష్మి అనే మహిళ మెడలో నుండి మూడు తులాల బంగారు చైనును గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి దొంగలించుకొని పోయారన్నారు. దీనికి తోడు ఈనెల 9న గుండు పాపలలోని గ్రామ దేవత మారెమ్మ అమ్మవారి గుడిలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు వెండి కిరీటం, కంచు దీపపు కుందులు తదితర వస్తువులను చోరీ చేయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్ నేతృత్వంలో దొర్నిపాడు ఎస్సై తిరుపాలు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి చోరీకి పాల్పడిన నేరస్తులను గుర్తించారన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గురువారం ముగ్గురు ముద్దాయిలు చింతకుంట సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద దొర్నిపాడు వైపు వెళ్లేందుకు సిద్ధంగా ఉండగా పోలీసు బృందాలు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి నాగలూరు జానయ్య, గురునాథం వెంకటేష్, ఎరుకలి రాముడు అనే వ్యక్తులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు. కేసును ఛేదించిన సీఐ హనుమంతు నాయక్, దొర్నిపాడు ఎస్ఐ తిరుపాల్‌తో పాటు పోలీసు సిబ్బంది రాంబాబు, రవి, హెూంగార్డు వలిలను ఎస్పీ రఘువీర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీలు అభినందించినట్లు డి.ఎస్.పి వెంకటరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు సిబ్బందికి నగదు రివార్డులు డిఎస్పి వెంకటరామయ్య అందజేసి వారిని అభినందించారు. ఈసమావేశంలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్, దొర్నిపాడు ఎస్ఐ తిరుపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

కరువు మండల విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-ప్యాపిలి: మండల కేంద్రమైన ప్యాపిలిలోని గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్, సహాయ కార్యదర్శి శివకేశులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం నిరంతరం కరువుకాటకాలకు నిలయంగా మారిందనీ, ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలు సరైన వానలు కురువక పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక అన్ని విధాలుగా రైతులు నష్టపోయారని వారు చేసిన అప్పులు తీర్చడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా విద్యార్థులను ఇతర ప్రాంతాలకు వలస తీసుకుపోతున్నారని, కావున వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని విద్యార్థులకు ప్రత్యేకమైన స్కాలర్షిప్లు అన్ని రకాల ఫీజులు ప్రభుత్వమే భరాయించుకొని అన్ని ఫీజులను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు రూ.1.70 కోట్ల కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్లో ఉన్నాయని, అవి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను 1400 నుంచి 1800 కు పెంచాలని ప్రభుత్వ హాస్టళ్లు చాలా పాతబడ్డాయనీ, కొన్నిచోట్ల కూలిపోయే విధంగా ఉన్నాయన్నారు. తక్షణమే నూతన భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్లో మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు, హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మెస్ బిల్లులు గత నాలుగు నెలల నుంచి అందక వార్డెన్లు చాలా కష్టాలు పడుతున్నారని తక్షణమే మెస్ బిల్లులు విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శశిధర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చంద్రనాయక్, వంశి, మండల నాయకులు పవన్, భాష, మనోజ్, కిరణ్,కార్తీక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేగంగుల బిజేంద్రరెడ్డిలు పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నాలుగు రోడ్ల కూడలిలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోవెలకుంట్ల రోడ్డులో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రూ.80 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను వారు ప్రారంభించారు.ఆళ్లగడ్డ పట్టణంలో నిర్మించిన నూతన ప్రభుత్వ ఆసుపత్రికి రూ.25లక్షల తో నిర్మించిన ప్రహరీ గోడ, సిమెంట్ రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కోటకందుకూరు ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాడు- నేడు కింద పాఠశాలలు, వైద్యశాలలను ఆధునికరిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాల నూతనంగా నిర్మించడం జరిగింద న్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామానికి కూడా ఒక అర్బన్ హెల్ప్ సెంటర్ మంజూరు అయిందని పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో రామతీర్థం పుట్టాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, నంద్యాల విజయ పాల డైరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో మహబూబ్‌ఖాన్,మున్సిపాలిటీ కమిషనర్ రమేష్‌బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, ఓబులంపల్లె రామ్మోహన్‌రెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, వార్డెన్ సుమలత, ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల దస్తగిరి రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరెంటెంట్ డాక్టర్ సుజాత, వైద్యులు శబరిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో టీడీపీ ప్రభుత్వం రావడం ఖాయం

విశాలాంధ్ర-బనగానపల్లె: వందరోజుల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నవశకానికి నాంది పలికిందని, పాదయాత్రతో యువనేత నారాలోకేష్ పరిపూర్ణ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, పోలిపల్లిలో జరిగిన యువగళం విజయోత్సవ సభ విజయవంతమైందని లోకేష్ పాదయాత్ర 226 రోజులు, 95 నియోజకవర్గాలు, 2108 గ్రామాల్లో మొత్తం 3,132 కి.మీ. పాదయాత్ర చేసి లోకేష్ చరిత్రసృష్టించారన్నారు. పోలీసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా లెక్క చేయకుండాప్రజలకష్టాలను తెలుసుకుంటూ వైసీపీసైకో పాలనను ఎండగడుతూ లోకేశ్ ముందుకు నడిచిన తీరు ఆయన్ని నాయకుడిగా మరింతగా రాటుదేలేలాచేసిందని పేర్కొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



విశాలాంధ్ర -వెలుగోడు : వెలుగోడు మండలంలోని రైతులకు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. పత్తి పంటలను గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి సాగు చేసిన రైతులకు ప్రస్తుతం మార్కెట్లో పత్తి ధర కనీసం 6650 (పొట్టి పింజ రకం) మరియు 7020 (పొడవు పింజ రకం) కంటే తక్కువ ఉన్నందున నంద్యాల పట్టణంలో గల శ్రీ మురారి పవన్, మారం లక్ష్మీనారాయణ కాటన్ ఇండస్ట్రీస్, ఏ.ఎన్.సి. అగ్రిమిల్లు నందు కాటన్ కార్పొరేషన్ వారు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కావున పత్తి రైతులు వారు పండించిన పత్తిని పైన తెలిపిన జిన్నింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాల్సిందిగా ఏవో తెలిపారు. రైతులు ముందస్తుగా సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

మహిళతో అసభ్య ప్రవర్తన - ఇరువర్గాలపై కేసు నమోదు

విశాలాంధ్ర- బనగానపల్లె: నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పలాపురంలో గురువారం మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన విషయం తో ఘర్షణపడి ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఒక వర్గంగా గుండి నాగ చెన్నయ్య, గుండి నాగరాజు మరో వర్గంగా కేడం చిన్న తిరుపం, కేడం సుధాకర్, కేడం ప్రతాప్, నిర్మలమ్మ లు గొడవపడి ఇరు వర్గాల వారికి గాయాలైనందున రెండు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసినందున ఇరు వర్గాలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు పంటి పరీక్షలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని ఆలమూరు ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 55 మంది విద్యార్థులకు పంటి వైద్యాధికారి భాష పంటి పరీక్షలు నిర్వహించారు. గురువారం ఆలమూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 55 మంది విద్యా ర్థులకు పంటి ప్రత్యేక వైద్యాధికారి భాష పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి గాయత్రి, సూపర్వైజర్ బాలస్వామి, సిహెచ్ఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర -బనగానపల్లె : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. ఆమె స్థానిక స్టేట్ బ్యాంక్ కాలనీ, పఠాన్ వీధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగు దేశం పార్టీని గెలిపించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 22, డిసెంబర్ 2023

అభివృద్ధికి ఆమడ దూరంలో మజరాలు

విశాలాంధ్ర - కల్లూరు : అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టిమిటాడుతున పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.మండల పరిధిలోని మజరా గ్రామాలైన ఎర్రకత్వ, ఓబులాపురం, చిన్న కొట్టాల, కొల్లంపల్లి, వామసముద్రం తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టగా డ్రైనేజీలు దుర్వాసనలు వ్యక్తం అవుతున్న పట్టించుకోవడంలేద ని ఆయా గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కాలవలు తీయడం లేదని మురికివాసన వెదజల్లుతుందని గ్రామ ప్రజలు అధికారుల తీరిపోయే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కాలువలోని మురుగునీరు వల్ల గ్రామాల లోని ప్రజలు దోమల వల్ల రోగాల బారిన పడుతున్నారని మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గ్రామమంతా దుర్వాసనతో ప్రజలంతా అనారోగ్యానికి గురై ఫీవర్ ఇబ్బందుల్లో పరిస్థితులు నెలకొన్నాయని గ్రామాల్లో కూడా ఎప్పుడు ఏం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులను మొరపెట్టుకున్న పంచాయతీ అధికారులు నిద్రపోతున్నారని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఎర్రకత్వ గ్రామంలో మంచినీరు డ్రైనేజీ మురికినీరు రెండు కలుస్తున్నాయని సంబంధిత అధికారులకు తెలియజేసిన వారిలో స్పందన లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువలను గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వేడుకున్న ఫలితం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు .దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గ్రామంలోని కాలువలను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

పేదలకు అండ సీపీఐ జెండా

విశాలాంధ్ర-కర్నూలు సిటీ :పేదలకు సీపీఐ జెండాఎల్ల వేళలా అండగా నిలుస్తూ విజయాలు సాధిస్తుందని సీపీఐ నేతలు పేర్కొన్నారు.పేదల ఇళ్లస్థలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఐ ఆధ్వర్యంలో బాధితులు ఆందోళన చేపట్టారు.సీపీఐ నగరకార్యవర్గ సభ్యులు ఎం.బీసన్న అధ్యక్షతన కార్యక్రమంలో జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు కె. జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నగర శివారులలోని నంద్యాల చెక్ పోస్ట్ మారుతి మెగాసిటీ వెనుకభాగంలో 2012లో దాదాపు 50 కుటుంబాలు సెంటు రూ.30 వేల ప్రకారం చొప్పున కొనుగోలు చేసి అగ్రిమెంట్లు చేసుకున్నారని చెప్పారు.గత 12 ఏళ్లుగా నివాస నివాసం ఉంటున్నారని తెలిపారు.ఈ స్థలాలపై కన్నువేసిన వైసీపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి పేదలపై నిత్యం దాడులు చేస్తూ, స్థలం ఖాళీ చేయాలని,ఈస్థలం తనదని వేధిస్తున్నారని, బాధలు భరించలేక 50 కుటుంబాలు సీపీఐ నాయకులను కలిశారని తెలిపారు. పేదలకు అన్యాయం ఎక్కడ జరిగినా బాధితుల పక్షానసీపీఐ అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు మహేశ్వర్ రెడ్డి నివాసం కూడా కబ్జా చేసి కట్టుకున్న ఇల్లేనని, పేదలపై పడి ఆస్థలాలను కబ్జా చేయాలని చూస్తున్నాడని చెప్పారు. మంగళ శీను కుటుంబంపై దాడి చేసి వారిని గాయపరిచి, ఇంటి ముందర బాత్రూం బండలు,పైపులు పగలగొట్టడం జరిగిందని, బాధితులు కేసు పెట్టేందుకు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళగా పోలీసులు స్పందించలేదన్నారు.ఇప్పటికైన పోలీసులు స్పందించి దాడి చేసిన వారిని అరెస్టు చేసి, పేదల స్థలాలు కబ్జా చేయాలని చూస్తున్నా వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కబ్జాల వ్యతిరేకంగా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. నగర సహాయ కార్యదర్శి మహేష్, శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నల్లన్న, అన్వర్, అమినాబి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, నగర అధ్యక్షులు బాబయ్య, డిహెచ్ పిఎస్ కుమార్, రాజా, సురేంద్ర యాదవ్, చంటి, శివ, రాంబాబు, మహబూబ్, మౌలాలి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పొలాలను సందర్శించిన నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు సమీప గ్రామీణ ప్రాంతాల పొలాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ మాట్లాడుతూ భారతదేశపు రైతుల విజేత' గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ జన్మ దినం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. దేశంలో 50శాతం ప్రజలు తమ జీవనోపాధి కోసం వ్యవసాయం పై ఆధార పడి జీవనం సాగిస్తున్నారని, మారుతున్న సాంకేతిక పరిణామంలో మార్పులు వస్తున్న నేపథ్యంలో విద్యార్థులూ వ్యవసాయంలో నూతన పరికరాలు అవిష్కరించాలన్నారు. అనంతరం

ఎలైట్ సెగ్మెంట్ చిన్నారులు గార్గేపురం, రుద్రవరం గ్రామాల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంటలు ఏవిధంగా పండిస్తారు .! అందుకు అవసరమైన అంశాలపై రైతులతో మాట్లాడి అవగాహన పెంచుకున్నారు. విద్యార్థులు రైతు కూలీల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: అంగన్వాడీల సమ్మె రోజురోజుకు ఉధృతంగా మారుతుంది. గురువారం 10వ రోజు నగరంలోని ధర్నా చౌక్ వద్ద మానవహారం నిర్వహించి అంగన్వాడీలు నిరసన తెలిపారు. అంగన్వాడీల మానవహారానికి ఏఐటియుసి, సిఐటియుసి, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఏఐటీయూసీ, సిఐటియుసి నగర అధ్యక్షులు జి. చంద్రశేఖర్,ఆర్. నరసింహులు అధ్యక్షతన జరిగిన అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఈ.పుల్లారెడ్డి, జిల్లా నాయకులు ఎం.నాగరాజు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.రాజు, సిఐటియు రాష్ట్ర శ్రామికమహిళ నాయకులు పి. నిర్మల, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు బాబురావు, ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు బతకన్న, ఐద్వా నగర కార్యదర్శికె.అరుణ, సిపిఎంపార్టీనగర కార్యదర్శి టి.రాముడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కొంచెం కూడా చలనం రాకపోవడం దురదృష్టకరమని చెప్పారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలుఇవ్వాలని, వేతనంతోకూడినటువంటి సెలవులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, విధులు నిర్వహిస్తూ చనిపోయిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు మద్దతుగా నిలబడతామని వారు అంగన్వాడీలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు :వేతనాలు పెంచాలని గత పది రోజులుగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్ టీయుసి ఆధ్వర్యంలో ఆదోని ప్రధాన రహదారిపై వంటావార్పుతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎన్ టీయుసి జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు, నియోజకవర్గ నాయకులు లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం గత పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిక్కన్న, ఫిలిప్, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారీ రహిత సంక్షేమ పథకాలు అందిస్తాం-కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-సి.బెళగల్ : మధ్య దళారీ వ్యవస్థ తో ఎటువంటి పని లేకుండా నిరుపేదలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రమైన సి.బెళగల్ లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదాన శిబిరానికి వస్తున్న కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి పోలకల్ గ్రామం నుండి పెద్ద సంఖ్యలో మోటార్ బైకుల ర్యాలీతో వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. సి బెళగల్ చేరుకున్న కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం దగ్గరికి చేరుకుని ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోట్ల హర్ష కేకును కట్ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎటువంటి మధ్య దళారీ వ్యవస్థతో సంబంధం లేకుండా వారి దగ్గరకి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అలాగే ఎక్కడా లేని విధంగా ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి అందిస్తున్నారని అలాగే రాష్ట్రంలో ప్రైవేటు స్కూళ్లను మరిపించే విధంగా నాడు నేడు పనులతో

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నాడని అందువలన త్వరలో రాష్ట్రంలోజరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలుతగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో భారీ సంఖ్యలో జగన్మోహన్ రెడ్డి అభిమానులు రక్తదానం చేశారు.అనంతరం కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సి బెళగల్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీళ్ల బాటిల్లను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో

మండల కన్వీనర్ ఆర్ సోమశేఖర్ రెడ్డి, సిబి గోవిందరెడ్డి, టీజీ వెంకటేష్, భూరాన్ దొడ్డి శేఖర్ రెడ్డి, పోలకల్ కంపాటి నరసింహులు, ఈర్లదిన్నె నాగేశ్వర్ రెడ్డి పులి రాజు, హారున్ , మద్దిలేటి, కోడుమూరు జడ్పిటిసి రఘునాథరెడ్డి,మైనార్టీ సెల్ విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ సాజిత్ అలి, పబ్లిసిటీ వింగ్ జిల్లా జనరల్ సెక్రెటరీ గుంతకంటి మల్లారెడ్డి,కోడుమూరు మండల ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు,ప్రతాపరెడ్డి,తేనేశ్వరరెడ్డి,మాజీ ఎంపిటిసి లింగన్న, జీతూరీ ప్రసాద్,జగదీష్, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్ తరలివెళ్లిన హర్ష సైన్యం

కోడుమూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గంలోని సి బెళగల్ పట్టణంలో గురువారం కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్ జన్మదిన వేడుకలు,మెగా రక్తదాన శిబిరానికి కోడుమూరు నుండి జడ్పిటిసి రఘునాథరెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీలు వార్డు సభ్యులు భారీ ఎత్తున 100 వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. కోడుమూరు నుంచి ప్యాలకుర్తి, కొత్తూరు మీదుగా వారి కాన్వాయ్ పెంచికలపాడు స్టేజి వద్దకు చేరుకకుంది.అక్కడి నుంచి కర్నూలు నుంచి బయలుదేరి వచ్చిన కోట్ల హర్ష భారీ కాన్వాయ్ వెంట వాహనాల్లో సి బెళగల్ బయలుదేరి వెళ్ళారు.దారి పొడుగునా గ్రామ గ్రామాన కోట్ల హర్ష కు ఆయా గ్రామాలలోని వైసీపీ శ్రేణులు,అభిమానులు భుజ మాలలు వేసి పెద్దఎత్తున బాణసంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు.గుడిపాడు, గూడూరు,పొన్నకల్లు,జూలకల్లు,పోలుకల్లు,యనగండ్ల మీదుగా బెళగల్ చేరుకున్నారు.అక్కడ ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్యతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం సభా వేదిక వద్దకు చేరుకున్నారు.వేదికపై భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

పాత్రికేయుడిపై దాడి చేసిన వారిని అరెస్టుచేయాలి- ఏపీయూడబ్ల్యూజే

వైసీపీ గుండాలపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి- బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆస్పరి ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శివకేశవ్‌పై దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్టుచేయాలని ఏపీయూడబ్ల్యూ జే ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏఎస్పీకి వినతిపత్రం అందచేశారు. గురువారం ఆస్పరి మండలంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలో భాగంగా మంత్రి గుమ్మనూరు వర్గీయులు చిప్పగిరి జడ్పీటీసీ

కర్నూలు :కలెక్టరేట్..గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పెద్దకడబూరు : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పత్తికొండ: :నాలుగు స్తంభాల దగ్గర ధర్నా చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విరూపాక్షి అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించి వేస్తుండగా ఆదృశ్యంను ఫోటలలో చిత్రీకరిస్తున్న ఆంధ్ర జ్యోతి విలేఖరి శివకేశవ్‌పై మంత్రి అనుచరులు దాడి చేసి అతని మొబైల్ లాక్కోవడం దారుణమని వెంటనే మంత్రి గుమ్మనూరు అనుచరులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి అనుచరుల గుండాగిరి అరికట్టాలని నినాదాలు చేశారు.గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎఎస్పీకి వినత్రి అందచేస్తూ మంత్రి అనుచరులపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాస్‌గౌడ్, గౌరవాధ్యక్షులు సుబ్బయ్య , గౌరవ సలహాదారులు క్రిష్ణారెడ్డి,ఐజేయూ నాయకులు కె నాగరాజు, కొండప్ప, ఉపాధ్యక్షులు వెంకటేష్, దస్తగిరి, కోశాధికారి అంజీ, నాయకులు శివ, చిరంజీవి, ఉసేన్, సుంకన్న, కమలాకర్, మోహన్ పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

వైసీపీ గుండాలపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి-బి గిడ్డయ్య

వై.యస్. జగన్మోహన్ రెడ్డి బర్త్ డే వేడుకలకు ఆస్పరికి వచ్చిన మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్ ,తమ్ముడు నారాయణస్వామి ,వారి అనుచరులు ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేకరి .శివ పై దాడి చేసి గాయపరచడాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శిబి.గిడ్డయ్య తీవ్రంగా ఖండించారు. ఇటీవల కాలంలో జిల్లాలో అధికారపార్టీ కి సంబంధించిన రౌడీలు జర్నలిస్టులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. గురువారం ఆస్పరి లో వైసీపీ అంతర్గత కుమ్ములాటల కారణంగా చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి ఫోటోలతో వేసిన ఫ్లెక్సీలను ఆస్పరి ఎస్ఐ,పోలీసుల సమక్షం లోనే మంత్రి అనుచరులు చించి వేసి రోడ్ లో పోయే వాహనాలపై దాడులు చేసి వీరంగం సృష్టిస్తుంటే ఆ దృశ్యాలను అక్కడున్న విలేకరులు కవర్ చేస్తున్న సమయంలో ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరి శివ పై అధికార పార్టీ గూండాలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ఈ సంఘటనను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,ప్రజలంతా తీవ్రంగా ఖండించాలని జిల్లా పోలీసు యంత్రాంగం అరాచకాలకు పాల్పడే అధికార పార్టీ నాయకులు, అనుచరుల పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర కర్నూలు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత కార్మిక శాఖ అధికారులు, డీసీపీవో , మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, బచ్‌పన్ బచావో జిల్లా కొ ఆర్డినేటర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, ఎన్‌సిఎల్‌పి అధికారి, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగ వెళ్ళి తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. సిటీ లిమిట్స్ లోని సి. క్యాంప్ సెంటర్, కొత్త బస్టాండ్, ఆనంద్ థియేటర్ ప్రదేశాలలో 5 మంది వీధి బాలలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి ముందు కౌన్సెలింగ్ చేసి వారిని కొంతమందిని వారి కుటుంబ సభ్యులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలపడం

మరియు వారు విద్యను అభ్యసించడం కోసం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖ వారందరూపాల్గొనారు.కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు,ఐసిడిఎస్, సిడబ్ల్యూసిశాఖ సమన్వయంతో అనాథలు సెమీ అనాథ లను కనుగొని, పాలక ప్రభుత్వాలు అందించే పార్టీతోషకమ్ పోస్ట్ ఆఫీసు పాస్‌బుక్స్‌లను 16మంది పిల్లలకు అందజేశారు.కర్నూలు ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్, పి.వెంకటలక్ష్మమ్మ, ఐ/సి ప్రాజెక్టు డైరెక్టర్, ఐసి డిఎస్., చైర్ పర్సన్ జూబెద బేగమ్, డిసిపిఓ టి.శారద, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

పెద్దకడబూరు : ట్యాబులు పంపిణీ చేస్తున్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర-నెట్‌వర్క్: రాష్ట్ర ప్రజల సముక్షేమంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేయడం జరుగు తుందని ఉమ్మడి కర్నూలు జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అండ్ జోనల్ అధ్య క్షులుతో పాటు జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదినం సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. సీఎం వైయస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేకలు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.

చిప్పగిరి : ట్యాబులు పంపిణీ చేస్తున్న వైసీపీ నేతలు

క్రిష్ణగిరి: ట్యాబులతో కంబాలపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలు

గౌడ వారి పెళ్లికి హాజరైన కోట్ల

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయిత్ కార్పొరేషన్ చైర్మన్ వై. రుద్రగౌడ్ సోదరుడు వై. పురుషోత్తమగౌడ్ కు మార్తె వై.స్వాతిల పెళ్లికి అభయ్‌ల వివాహం గురువారం కర్ణాటక రాష్ట్రం, సింధునూరులోని కమ్మవారి కళ్యాణ భవనము నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల వెంట సింధనూరు శాసనసభ్యులు హంపన గౌడ్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బూదూరు లక్ష్మీకాంతరెడ్డి, ఆరవీటి సుధాకర్ శెట్టి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్కాపురం నాగిరెడ్డి, మల్లికార్జున గౌడ్, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు గోరా భాష, జోహార్ అబ్బాస్, ఆఫ్గాన్ వలిభాష తదితరులు ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, డిసెంబర్ 2023

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోండి-చైర్మన్ చలం రెడ్డి

విశాలాంధ్ర-బేతంచెర్ల : ప్రభుత్వం అందించే ట్యాబ్ లను విద్యార్థులు ఉపయోగించుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి అన్నారు.గురువారం పట్టణంలో హనుమాన్ నగర్ ఉన్నత పాఠశాలలో జరిగినజగనన్న ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తులో మంచి తెలివితేటలతో విద్యను అభ్యసించి, ఆధునిక టెక్నాలజీతో ఉన్నత స్థాయికి ఎదగాలని కృషి చేస్తున్నది వైయస్సార్ జగనన్న ప్రభుత్వమని బేతంచెర్ల మండలం ఎంపీడీవో వెంకన్న, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎంఈఓ సోమశేఖర్ అధ్యక్షతన ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ట్యాబ్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీపీ ,చైర్మన్, మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నడుస్తున్న ఆధునిక టెక్నాలజీ తో

విద్యార్థులు పోటీపడి మంచి క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగడానికి ట్యాబ్లు ఎంతో ఉపయోగపడతాయని వారన్నారు. విద్యార్థులు ట్యాబ్ లలో అనవసరమైన యాప్ల డౌన్లోడ్ చేసుకొని వినియోగించడం ద్వారా వారి భవిష్యత్తు విచ్చిన్నం కావడానికి పునాది పడుతుంది. కనుక విద్యార్థుల తల్లి కూడా ఇంటిదగ్గర వారి క్రమశిక్షణను గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ స్కూల్లో కూడా ఎంతో ఆహ్లాదకరమైన పాఠశాలలో హైస్కూల్లో వాతావరణం తో పాటు మంచి విద్యను అందించడానికి ఉన్నత స్థాయి చదివిన ఉపాధ్యాయుల ద్వారా అందించే విధంగా నాడు నేడు కార్యక్రమాన్ని తీసుకొచ్చి పాఠశాల రూపురేఖలు మార్చి మౌలిక సదుపాయాల చర్యలు చేపట్టిందని వారన్నారు. ఎంఈఓ సోమశేఖర్ మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 1000 మంది లోపు ఉంటారని వారికి ఈ నెలలోపు అందరికీ ట్యాబ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీపీ నాగభూషణం రెడ్డి, ఎంపీడీవో వెంకన్న, చైర్మన్ చలం రెడ్డి, ఎంఇఓ సోమశేఖర్ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్రహం, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు మూర్తి జావలి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, ఎస్ కాజా హుస్సేన్, ఉపాధ్యాయులు ఇందుమతి ,రమణమ్మ, హబీబుల్లా ,మణి బాబు, రామాంజనేయులు, హేమలత, మహబూబ్ బాషా, కౌన్సిలర్ జ్యోతి, కృష్ణమూర్తి, వలి భాష విద్యార్థులు విద్యాతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి అనుచరులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- ఆస్పరి : పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శివ కేశవ పై కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు మూలింటి నాగన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, మురళి లు అన్నారు. గురువారం పాత్రికేయుడు శివ కేశవ పై దాడికి పాల్పడిన మంత్రి అనుచరులపై కేసు నమోదు చేయాలని ఎస్సై వరప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు మాల

మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ లు కేక్ కట్ చేసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంలో వారి అనుచరులు చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి ఫ్లెక్సీలను చించి వేస్తున్న దృశ్యాలను ఫోటోలు వీడియోలు తీయడం జరిగిందన్నారు. దీన్ని పసిగట్టిన వారి అనుచరులు ఫోటోలు తీస్తున్న పాత్రికేయుడు పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడికి బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి నేరస్థులను శిక్షించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలి అని వారు డిమాండ్ చేశారు.

కరువు విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : కరువు విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, కరువు స్కాలర్షిప్లు విడుదల చేయాలని, సాంఘిక సంక్షేమం హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, వెల్దుర్తి మండలంలో ఉన్న బీసి గురుకుల

పోస్టల్కు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నట్లు జిల్లాఅధ్యక్షులు డి. సోవన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో కరువు తాండవం చేస్తుందని, కర్నూలు జిల్లాను ఇప్పటికే కరువు జిల్లాగా ప్రకటించారే గాని సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. దీంతో తల్లిదండ్రులతోపాటు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవి ధంగా ఎప్పుడు లేని విధంగా విద్యార్థులు అన్ని ఫీజులను కూడా ఈసారి పెంచినటువంటి పరిస్థితి ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కావున కరువు ప్రాంతాలలోని విద్యార్థులు ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలఅధ్యక్ష, కార్యదర్శులు బిజె. సుమంత్, హెచ్. శ్రీనివాసులు, హెడి. కేశన్నలు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలనుపత్తికొండలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల నడుమ ఎమ్మెల్యే శ్రీదేవి కేక్ కట్

చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి,హెరాసూర్ రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - దేవనకొండ: 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని బొజ్జమ్మ అన్నారు వైకాపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండల పరిధిలోని జిల్లేడు

బుడకల గ్రామంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కప్పట్రాల్లా బొజ్జమ్మ స్వగృహం నందు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా జగన్మోహన్ రెడ్డి ఫొటోతో ఉన్న కేక్కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. అదేవిధంగా దేవనకొండ పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున , జడ్పిటిసి రామకృష్ణ (కిట్టు) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వైయస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి సీఎం జగన్మోహన్ రెడ్డికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు,దేవనకొండ ఎంపిటిసి టపాలా శ్రీనివాసులు నాయుడు,టెర్నెకల్ మాజీ సర్పంచ్ రాజన్న, మండలంలోని నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు వైయస్ జగన్

విశాలాంధ్ర -కౌతాళం : రాష్ట్ర ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని వైసిపి మండల అధ్యక్షులు ప్రహల్లాదాచారి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి

జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు అనంతరం కేకు కట్ చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చిన్న వయసులోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎన్నికలలో విజయం సాధించి మంచి పాలనను అందించడం గొప్ప వరం లాంటిది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా మంచి గుర్తింపును సంపాదించుకున్నాయని కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రతి ఒక్క పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకోవడం జరుగుతుందన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్ దీవించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అభివృద్ధి సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ దీవెనలు అందించాలని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనునాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్న జగన్ను అందరూ ఆశీర్వదించాలన్నారు. ఆయన చల్లగా ఉంటే ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు అభిమానులు కార్యకర్తల మధ్య ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణ రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి,లాయర్ మహేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య, నందిపాడు గురివిరెడ్డి, తిమ్మారెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ..ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ - నిరవధిక సమ్మె

విశాలాంధ్ర- కర్నూలు జెడ్పిటిసి: కర్నూలు విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న 25 మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం గురువారం కర్నూలు కలెక్టరేట్ ముందు నిరవధిక సమ్మె కార్యక్రమం చేపట్టారు. ఇందులో ఎస్ఎస్ఏ జేఏసీ కమిటీ ఎం.చంద్రశేఖర రాజు, రఫీ, సాయిబేష్, రెహమాన్, భాస్కర్ మరియు వీరికి మద్దతుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు వారి సభ్యులు పాల్గొని నిరవధిక సమ్మె కార్యక్రమంలో జయప్రదం చేశారు.

ముఖ్యమైన డిమాండ్లు :

1. ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రెగ్యులరైజేషన్ ఉద్యోగ భద్రత కల్పించి, అమలు. వేతనాలను పెంచి వెంటనే అమలు ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు. నిత్యవసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెయిటేజీని కల్పించాలి. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న

మహిళలందరికీ చైల్డ్ కేర్ లీవ్స్ కల్పించాలి.సమగ్ర శిక్ష ఉద్యోగులు విధి నిర్వహణలో మరణించినట్లయితే వారికి 20 లక్షలు చెల్లించాలి.సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలి.
ప్రతినెల 1వ తేదీకి వేతనాలు చెల్లించాలి వంటి డిమాండ్లపై ధర్నా చేపట్టారు.

రిజర్వాయర్ పరిస్థితిపై ఎక్సపర్ట్ కమిటీ సమీక్ష

విశాలాంధ్ర - వెలుగోడు: తెలుగుగంగ ప్రాజెక్టు లో భాగమైన వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (ఎన్టీయార్ జలాశయం) ను సాగునీటి నిపుణుల విభాగం ఇంజనీర్లు గురువారం సందర్శించారు. డ్యామ్ సేఫ్టీ ఎక్సపర్ట్ కమిటీ చైర్మన్ ఏ.బి.పాండ్య , విజయవాడ చీఫ్ ఇంజనీర్లు ఎఆర్ కుమార్, కర్నూలు చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషా, విజయవాడ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సి యస్థికా, విజయవాడ సెంట్రల్ డిజైన్ ఇ.ఇ, సుబ్బారావు,డి.ఇ షేక్ హసీనాభాను పరిశీలించారు. రిజర్వాయర్ మట్టి కట్ట పటిష్టత , స్పిల్వే , హెడ్ రెగ్యులేటర్ గేట్ల పరిస్థితి ,

రిజర్వాయర్ నీటి కెపాసిటీ పై స్థానిక ఇంజనీర్లు తో అడిగి తెలుసుకున్నారు.హెడ్ రెగ్యులేటర్ గేట్లు శిథిలావస్థకు చేరుకుని , కొన్నేళ్లుగా లికేజీకి గురవుతున్నాయి . వీటి మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించ లేదు.ఈ విషయాన్ని ఇంజనీర్లు ఎక్సపర్ట్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.మద్రాస్ కెనాల్, పంట కాల్వల పరిస్థితి, లైనింగ్ పనుల పురోగతిపై ఎక్సపర్ట్ కమిటీ సమీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఇ వెంకట్రామయ్య, శ్రీశైలం ప్రాజెక్టు ఇ.ఇ రమణ ప్రసాద్, వెలుగోడు రిజర్వాయర్ డి.ఇ లు రమేష్, హరివుల్లా, వెంకటేశ్వర్లు, ఏ.ఇలు ఉదయ కుమార్రెడ్డి, మురళీకృష్ణ, శరభరెడ్డి, ఇలియస్ , శివ నాయక్ పాల్గొన్నారు.

వైసీపీలో అంతర్గత పోరు...పాత్రికేయుడుపై దాడి చేసిన మంత్రి అనుచరులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మంత్రి గుమ్మనూరు అనుచరులు ఆస్పరిలో ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేశారు. జగన్మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలో వైసీపీ నేతల్లో ఉన్న అంతర్గత పోరు మరో సారి బహిర్గతం అయింది. మండల కేంద్రమైన ఆస్పరిలోని అంబేద్కర్ సర్కిల్లో వైఎస్ జన్మదినం సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్, ఆయన సోదరులు నారాయణ, శ్రీనివాసులు హాజరైనారు. అదే నియోజకవర్గంలోని చిప్పగిరి జడ్పీసీటీ విరూపాక్షి అనుచరులు సీఎం జగన్మోహన్రెడ్డి జన్మదినం వేడుకల్లో భాగం గా సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఫ్లెక్సీలు వేశారు. విరూపాక్షి ఫోటోతో పాటు జగన్మోహన్రెడ్డి ఫోటోలు వేస్తూ పెద్దపెద్ద ఫ్లెక్సీలు వేయడం జీర్ణించుకోలేని మంత్రి అనుచరులు మంత్రి కుమారుడు, సోదరుల సమక్షంలో చించి వేస్తున్న సందర్భంలో పాత్రికేయులు ఫోటోలు తీశారు. ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శివకేశవ్ కూడా ఫోటో తీస్తుండగా మంత్రి అనుచరులు నానా దుర్భాషలాడుతు అతనిపై దాడి చేయడానికి ప్రయత్నించారు. పాత్రికేయుడి చేతిలో సెల్ఫోన్ లాక్కొని వెళ్లారు. చిప్పగిరి జడ్పీటీసీ విరూపాక్షి గతంలో మంత్రిపై అలక వహించి జడ్పీటీసీకి రాజీనామ చేశారు. ఆలూరు సీటు తనకు కేటాయిస్తే పోటీ చేస్తానని పాత్రికేయుల సమావేశంలో ప్రకటించారు. అయితే అదిష్టానం మంత్రి గుమ్మనూరు, విరూపాక్షితో చర్చలు నిర్వహి ంచి ఇరువురి మధ్య రాజీ చేశారు. అయినా నివురు గప్పిన నిప్పులా ఉన్న వారి మధ్య ఉన్నవిభేదాలు మరోసారి గుప్పుమన్నాయి.

పాత్రికేయులు నిరసన

పాత్రికేయులు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలియచేశారు. పాత్రికేయుడిపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆస్పరి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆలూరు నియోజకవర్గంలో పాత్రికేయులపై జరుగుతున్న వరుస దాడులకు నిరసనగా జిల్లాలో పత్తికొండ, ఆలూరు, కర్నూలు, ఆదోని ,ఎమ్మిగనూరు తదితర కేంద్రాలలో నిరసన తెలియచేశారు.దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు.

నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలి

విశాలాంధ్ర- ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ఎస్సీ ఎస్టీ, బిసి, ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ లో నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలని ఆత్మకూర్ పట్టణ కార్యదర్శి కే దినేష్ కుమార్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంక్షేమ హాస్టల్లో వార్డెన్స్ వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టి విద్యార్థులకు హాస్టల్స్ నడిపే విధంగా ఉంది అని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం హాస్టల్ విద్యార్థులపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ మహిళల హాస్టల్ సొంత భవనాలు లేక విద్యార్థినీలు విద్యను అభ్యసించలేకపోతున్నారని అన్నారు.అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థులకు కాస్మోట్ చార్జింగ్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని

అన్నారు.వెంటనే హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది.అయితే కనీస వసతులు లేనటువంటి పాఠశాలలో విద్యను ఎలా అభ్యసిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్య రంగ సమస్యలపై దృష్టి పెట్టి విద్యార్థి విద్యార్థులకు సొంత వసతి గృహాలు ఏర్పాటు చేసి వారికి సరైనటువంటి విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు .హాస్టల్ లో ఉన్నటువంటి పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్.చేశారు హాస్టల్ విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హాస్టల్స్ రెగ్యులర్ వార్డెన్ నియమించాలని ఎస్సీ ఎస్టీ, బిసి హాస్టల్స్ ను జిల్లా అధికారులు కూడా హాస్టల్స్ ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు అంటున్నారని కేవలం కుర్చీలకే పరిమితం అయిపోయారని వాపోయారు. హాస్టల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు సమావేశంలో ఆత్మకూరు పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు గంగాధర్ లింగేష్ సాయిదిలీప్ రాము ప్రతాప్లు పాల్గొన్నారు.

వైసీపీలో ఫ్లెక్సీల రగడ...మరోసారి బయటపడిన విభేదాలు

ఆలూరు- విశాలాంధ్ర : ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని వైసీపీలో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. కొన్నాళ్లుగా అధికారపార్టీలోని చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి వర్గం.. మంత్రి గుమ్మనూరు జయరాం వైఖరిని నిరసిస్తూ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గతంలో చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి పై మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణలు తీవ్రమైన పదజాలంతో దూషించడంతో మనస్థాపానికి గురైన విరుపాక్షి రాజీనామాకు సిద్ధపడ్డాడు. దీంతో అధినాయకత్వం జడ్పీటీసీ విరుపాక్షితో మాట్లాడి విరమింప చేశారు. ఆ సమయంలో జెడ్పిటిసి రాజీనామా వ్యవహారం జిల్లా, రాష్ట్రంలో సంచలనంగా మారింది. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆస్పరి మండలంలో ఫ్లెక్సీల రగడ వెలుగుచూసింది. గత పది రోజుల క్రితం ఆస్పరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరపాలని,అలాగే రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయాలని చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి తన అనుచరులకు చెప్పడంతో ఆస్పరి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి

ఆకాంక్షలు చెబుతూ.. చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి ఆయన అభిమానులు బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్ చుట్టూ ప్రధాన కూడళ్లలో మంగవారం ఉదయం పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం జెడ్పిటిసి విరుపాక్షిని దెబ్బ కొట్టాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను ఆస్పరిలో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు, ముఖ్య నాయకులకు తెలియజేశారు. అయితే మంత్రి గుమ్మనూరు జయరాం, చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి అనుచరులు ఆస్పరిలో ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటే ఇరు వర్గాల మధ్య గొడవలు జరుగుతాయని లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అవుతుందన్న ఉద్దేశంతో పోలీసులు జెడ్పిటిసి విరుపాక్షిని ఆస్పరికి రాకుండా పర్మిషన్ లేదని చిప్పగిరిలోనే అడ్డుకున్నారు. మంత్రి వర్గీయులు గురువారం ఉదయం ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆస్పరిలో మంత్రి జయరాం, తనయుడు, సోదరుల ఫోటోలతో భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గురువారం ఆస్పరికి మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అలాగే ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణలు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు. అనంతరం బైక్ ర్యాలీ వెలుతున్న సమయంలో మంత్రి అనుచరులు అంబేద్కర్ సర్కిల్ లో ఇరువైపుల ఉన్న జడ్పిటిసి విరుపాక్షి ఫ్లెక్సీలను ఫ్లెక్సీలను చించి వేస్తూ జడ్పిటిసి విరుపాక్షి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీభత్సం సృష్టించారు. పోలీసులు నిలువరించే ప్రయత్నం చేసిన మంత్రి అనుచరులు వినలేదు. రానున్న ఎన్నికల్లో ఆలూరు నుంచి జడ్పిటిసి విరుపాక్షికి ఎమ్మెల్యే టికెట్ కన్ఫామ్ అయ్యిందని, మంత్రి గుమ్మనూరు జయరాంను కర్నూలు ఎంపీగా పోటీలో ఉంటాడని నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీలు చించేసి.. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని జడ్పీటీసీ విరుపాక్షి అనుచర వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని జడ్పిటిసి విరుపాక్షి దృష్టికి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు తీసుకెళ్లారు. దీంతో ఆస్పరి ఆయన అనుచరులు పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు తొలగించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా అధికారపార్టీలో విభేదాలు ఎటు దారితీస్తాయోనని పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమవుతోంది.

ఆదోని నూతన సబ్ కలెక్టర్‌గా...

విశాలాంధ్ర-ఆదోని : ఆదోని నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివ నారాయణ్‌శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2021బ్యాచ్ ఐఏఎస్‌గా నియామకమై గుంటూరు జిల్లాలో ట్రైన్ కలెక్టర్‌గా శిక్షణ పూర్తిచేసుకుని, ఆదోని సబ్ కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్ పొందారు. ఆదోనిలో పనిచేస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్‌గా ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ ని పరిపాలన అధికారి గోవింద్ సింగ్, తాసిల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ అసోసియేషన్ వారు రజినీకాంత్ రెడ్డి, వలి భాష, మరియు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.

చాబోలు గ్రామస్తులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : చాబోలు గ్రామస్తులకు మండల కేంద్రంలో జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలిచ్చి పక్క గృహాలు నిర్మించాలని కుటుం బానికి రెండు ఎకరాలు ఎన్ ఎస్ ఫారం భూమి ఇవ్వాలని సిపిఎం పార్టీ

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా తాసిల్దార్ కార్యాలయం ముందు ఎం కర్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ చాబొలు గ్రామంలో 100 కుటుంబాలు నివాసం ఉన్నాయని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు ఇల్లు సర్వం కోల్పోయారని పరిహారం అనేక మందికి చెల్లించలేదని నేడు సాగు చేసుకుంటున్న భూములను పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విస్తరణ పనుల వల్ల సాగు భూముల్లో మట్టి వేస్తున్నారని వాటి మూలంగా జీవనోపాధి కోల్పోయారని వారన్నారు. మత్స్య కార్మికులకు చాపల వేటకు అనుమతించడం లేదని వారు తెలిపారు. పోతిరెడ్డిపాడు విస్తరణ పనుల్లో మెగా కంపెనీ వారు పగులు రాత్రి తేడా లేకుండా బ్లాస్టింగ్ పేల్చడం వల్ల అనేక ఇల్లు బీటలు వచ్చి ఇండ్లు దెబ్బతిన్నాయన్నారు. మంచినీరు కలుషితం అయిపోయిందని,దుమ్ము దులితో ప్రజలు అనారోగ్యాల గురవుతున్నారని వారు తెలిపారు.చాబోలు గ్రామాన్ని పునరావాసం కల్పించాలని ప్రభుత్వానికి అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించిన కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. చాబోలు గ్రామ ప్రజల సమస్య పరిష్కరించకపోతే పనులను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-నందికొట్కూరు: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మున్సిపాలిటీ -1 వార్డు కౌన్సిలర్ చిన్న రాజు ఆధ్వర్యంలో గురువారం నందికొట్కూరు పట్టణంలోని, క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్పూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తు చేశారు. అనంతరం కొద్ది సేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కళాకర్, రాకేష్, వెంకటేష్, ప్రభాకర్, హేమంతు, సామెల్ రాజ్,విక్రమ్, సూరి, అఖిల్,విష్ణు,కిరణ్, వినోద్, రాకేష్, శశి కుమార్, నాని, మహేషు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేఖరి శివకేశవ్‌పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని ఆదోని ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షుడు మల్లి కార్జున, ప్రధాన కార్యదర్శి హుస్సే న్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ శివనారాయన్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు వైసీపీ పాలనలోనే విలేకరులపై దాడులు జరుగుతున్నాయని,రాజకీయ నాయకులవర్గాల మధ్య జరిగే టటువంటి వివాదాలను విలేకరులపై చూపించి దాడులు చేసే ప్రయత్నం మానుకోవాలని ఆయన హితువు పలికారు.